

నవభూమి
వరంగల్
అనుబంధం
21 మార్చి ,2025 శుక్రవారం పేజీలు:7
www.epaper.navabhoomi.in


## ప్రియాంకకు పంచాయతీరాజ్ శాఖలో కారుణ్య

# నియామక ఉత్తర్వులు



**మహబూబాబాద్ టౌన్ మార్చి 20,నవభూమి:** పెనక ముత్తుదొర కూతురు ప్రియాంకకు పంచాయతీరాజ్ శాఖలో కారుణ్య నియామక ఉత్తర్వులు హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాల పంపిణీ జిల్లా పరిషత్ సీఈవో పురుషోత్తం ఆధ్వర్యంలో అభ్యర్థుల తరలింపు మహబూబాబాద్ జిల్లాకు చెందిన పెనక ముత్తుదొర కూతురు ప్రియాంక గురువారం హైదరాబాదులో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా పంచాయతీరాజ్ శాఖలో కారుణ్య నియామక ఉత్తర్వులు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాకు చెందిన అభ్యర్థులను జిల్లా పరిషత్ సీఈవో పురుషోత్తం ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సు ద్వారా హైదరాబాద్‌కు తరలించారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకోవడం అభ్యర్థుల కుటుంబాల్లో ఆనందాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, అభ్యర్థుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమమే

# ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

## ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్,20** తెలంగాణ రాష్ట్రంలో పేద బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి పూర్తి భరోసా కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కొనియాడారు. చిల్పూర్ మండల కేంద్రంలోని వరలక్ష్మి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి, ముఖ్యమంత్రి సహాయనిది చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈసందర్బంగాచిల్పూర్ మండలానికి సంబందించిన 49మంది కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ లబ్ధిదారులకు 49లక్షల5వేల 684రూపాయల విలువ గల చెక్కులను అలాగే 49మంది ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులకు 17లక్షల 33వేల 500 రూపాయల విలువగల చెక్కులను మొత్తం98మందిలబ్ధిదారులకు66లక్షల 39 వేల184రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు ప్రజాక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అనారోగ్యానికి గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆపన్న హస్తం అందిస్తుందని వెల్లడించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు నేరుగా ఆర్థిక సహాయంచేరే విధంగా అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. నిన్న అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్ వాస్తవానికి దగ్గరగా ఉందని తెలిపారు. 3లక్షల 04వేల కోట్ల బడ్జెట్ లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6గ్యారెంటీల అమలుకు 56వేల కోట్లను కేటాయించిందని తెలిపారు. నియోజక వర్గానికి మంజూరు అయినా 3,500ఇందిరమ్మఇళ్లతో పాటు అదనంగా ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి మరో 1500ఇల్లు కేటాయిస్తానని హామీ ఇచ్చారని మొత్తం 5వేల ఇందిరమ్మ ఇల్లు ఉన్నాయన్నారు. ఎలాంటి రాజకీయాలకు తావు లేకుండా అత్యంత పారదర్శకంగా నిజమైన లబ్ధి దారులకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు కేటాయించనున్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్ర బడ్జెట్ లో సాగు నీటి రంగానికి పెద్ద పీట వేస్తూ23వేలకోట్ల నిధులు కటాయించిందని తెలిపారు. ఏడాది లోగ దేవాదుల పెండింగ్ పనులను పూర్తి చేసి నియోజకవర్గంలోని ప్రతీ గ్రామానికి, ప్రతీ ఎకరానికి సాగు నీరు అందించే బాధ్యతను హామీఇచ్చారు. 16వ తేదీన నిర్వహించిన భారీ బహిరంగ సభను విజవంతం చేసిన నియోజకవర్గ ప్రజలకు, మహిళలకు, రైతులకు, యువతకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు ఇచ్చిన ఈ ప్రోత్సాహంతో రానున్న రోజులలలో నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని ఎక్కువ నిధులు తీసుకువచ్చేవిధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో అధికారులు, మండలనాయకులు, లబ్ధిదారులు, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.




## పది పరీక్షలు పదిలంగా రాస్తే

# విజయం మీ సొంతం

- నేటి నుండే పదవ తరగతి పరీక్షలు
- విద్యార్థులకు పలు సలహాలు, సూచనలు

**కాటారం,మార్చి 20 నవభూమి ప్రతినిధి:** విద్యార్థుల జీవితంలో పదవ తరగతి కీలక మలుపు అని,పది సంవత్సరాల పాఠశాల చదువు కు ముగింపు అని,గ్రామీణ ఆట పాటల జీవితానికి స్వస్తి చెప్పడం,కళాశాల విద్య,పట్టణ వాతావరణం,సరికొత్త స్నేహితుల సంగమం, బాధ్యతాయుతమైన జీవన విధానం,తల్లి దండ్రుల ఆశయ సాధనకు అంకురార్పణ లాంటిదని, అంతటి ప్రాధాన్యత కల్గిన పదవ తరగతి పరీక్షల్లో విజయ సాధన కొరకు పాటించవలసిన కొన్ని ముఖ్యమైన టిప్స్ విద్యార్థుల కోసం.ప్రతిరోజూ రాత్రి 10 గంటల వరకు చదువుకోవలెను.తెల్ల వారు జామున 5 గంటలకు నిద్ర లేచి మనసులో ఆందోళన తొలగించి ప్రశాంతంగా ఉండండి.ఎట్టి పరిస్థితుల్లోనూ రాత్రి పూట నిద్రకు భంగం కలుగ నివ్వకూడదు.ఉదయం 5 గంటల నుండి 7 గంటల వరకు చదవండి.మధ్యలో కాస్త వ్యాయామం (యోగ,ద్యానం) చేయండి.ఒక అరగంట విశ్రాంతి తీసుకుని,అరగంట కాల కృత్యాలకు కేటాయించండి.తిరిగి తర్వాత పుస్తకం తెరిచి ముఖ్యమైన అంశాలను చూసుకోండి,తేలికగా జీర్ణమయ్యే ఆహారం తీసుకోవాలి.ఉదయం 9 గంటలకు పరీక్ష కేంద్రం దూరమును బట్టి ప్రణాళిక సిద్ధం చేసుకోండి.పరీక్ష కేంద్రం వద్దకు వెల్లెవరకు ఎవరితోనూ మాట్లాడకండి.పరీక్ష కేంద్రానికి ప్రశాంతంగా చేరుకొంది,స్నేహితులతో ఎక్కువగా మాట్లాడకండి,పరీక్ష హాల్ లోకి ప్రశాంతంగా చిరు నవ్వుతో వెళ్ళండి.ఇన్విజిలేటర్ చెప్పే విషయాలు జాగ్రత్తగా వినండి.జవాబు పత్రం ఇవ్వగానే దానికి మార్జిన్లు కొట్టుకోండి,ప్రశ్నా పత్రాన్ని క్షుణ్ణంగా చదవండి.సమాధానాలు బాగా తెలిసిన ప్రశ్నలకు మాత్రమే ముందుగా వ్రాయండి.తప్పులు,కొట్టి వేతలు లేకుండా చూసుకోండి.జవాబు వ్రాసే టప్పుడు ప్రశ్న నెంబర్,సెక్షన్ వ్రాయండి,జవాబు వ్రాయడం అవగానే గీత కొట్టండి.అనంతరం మరొక ప్రశ్నకు ఉపక్రమించండి.చివరకు జవాబు లు తెలియని చాయిస్ ప్రశ్నల కొరకు ప్రయత్నించండి.గుర్తు రాకపోతే చిరునవ్వుతో మూడుసార్లు ఊపిరి గట్టిగా పీల్చుకుని వదలండి, స్ట్రెస్ పూర్తిగా వెళ్ళిపోతుంది.మర్చిపోయిన సమాధానాలు గుర్తుకు వస్తాయి.చివరకు 15 నిమిషాలు వ్రాసిన పేపర్ ను ఒకసారి పరిశీలించండి.ప్రశ్న న్బెర్ లు,జవాబులు ఒకసారి సరి చూసుకోండి,అదనపు జవాబు పత్రాలు, మ్యాప్,గ్రాప్ పేపర్ లు,బుక్ లెట్ దారంతో కట్టండి. చివరగా ఆలోచించి ఏది వదలకుండా అన్ని పూర్తి చేయండి.వార్నింగ్ బెల్ కొట్టినా కూడా లేవకండి, అన్ని పరిశీలించాక బయటకు రండి.పరీక్షలో ఏదైనా తప్పు వ్రాస్తే దాన్నే పట్టుకుని వేళ్లాడకండి, బుద్ధిమంతులు ఉండండి అంతేగానీ ఇతరులను అడగడం,నకలు అనే ఆలోచన మనసులోకి రానియ్యకండి.నేరుగా ఇంటికి వెళ్లి లంచ్ చేసి ఒక గంట విశ్రాంతి తీసుకోండి.తరువాత రెండు గంటల వ్యవధిలో మధ్య మధ్యలో 15 నిమిషాలు గ్యాబ్ ఇస్తూ చదువుకోండి.బొమ్మలు గ్రాఫ్ పేపర్ మీద పెన్సిల్ తో మ్యాప్ పెన్నుతో గుర్తించండి.విజయం మీ సొంతం చేసుకుని అమ్మా నాన్నల, ఉపాద్యాయుల ఆకాంక్షను నెరవేర్చండి.భావి జీవితానికి బాటలు వేయండి.



## బూత్ లెవల్ ఏజెంట్లను నియమించండి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 20** ప్రతి రాజకీయ పార్టీ ప్రతినిధులు బూత్ లెవల్లోనీ ఏజెంట్లను నియమించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు బూత్ లెవల్ ఏజెంట్ నియామకం, స్పెషల్ సమ్మరీ రివిజన్ 2025' గురువారం మినీ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ రాజకీయ పార్టీ ప్రతి నిధులతో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్తో కలిసి కలెక్టర్ సమావేశాన్నిఏర్పాటుచేసారు ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ865 పోలింగ్ కేంద్రాలలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు పార్టీకి చెందిన బూత్ లెవల్ అధికారినినియమించాలన్నారు.జనవరి6న ఓటరు జాబితాను అన్ని పోలింగ్ స్టేషన్లలో అందుబాటులోపెట్టడంజరిగిందని.నవంబర్ 29 తరువాత నుండి ఇప్పటి వరకు కొత్తగా ఓటరు నమోదు కోసం ఓటరు లిస్టోమార్పులుచేర్పులు కోసం 3 నియోజకవర్గాల నుండి 13104 దరఖాస్తులు వచ్చాయాన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతీఒక్కరుఓటరుగా నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ప్రతీ ఓటరుకి ఆధార్ కార్డు అనుసంధానం చేసే ప్రక్రియను జిల్లానుండి మొదలుపెట్టామని అన్నారు.ఈసమావేశంలో కలెక్టరేట్ ఏవో మన్సుర్, ఎలక్షన్ సెక్షన్ సూపర్ఇంటెండట్ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ బి.భాస్కర్,టిఆర్ఎస్ రవి, బిజెపి ఎ విజయ భాస్కర్, సిపిఎం జే. రమేష్, బిఎస్పి ఎం.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## లింగాల నరసింహ రెడ్డి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కడియం

### మాజీ ఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే,కడియం.శ్రీహరి

**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 20** రఘునాథపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామమాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగాల నరసింహ రెడ్డి అనారోగ్యంతోమరణించారు.ఈసందర్భంగా గురువారం మాజీ ఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యేకడియం శ్రీహరి ఆయన పార్థివాదేహానికి పూలమాలలువేసిఘనంగా నివాళు లుఅర్పించారు.అన%శీ%తరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.నరసింహ రెడ్డి లాంటి నాయకున్ని కోల్పోవడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు. ఎన్నోఏళ్లుగా ప్రజలకు సేవ చేస్తూ, గ్రామ అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. వ్యక్తిగతంగా అత్యంత సన్నిహితుడైన నరసింహ రెడ్డి ఇప్పుడు లేకపోవడం బాధాకరమని, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్నీ ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంటన స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



### కళ్యాణలక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను

# పంపిణీచేసిన ఎమ్మెల్యే కడియం

◆ మాజీ ఉపముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే,కడియం.శ్రీహరి



**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 20** కళ్యాణ లక్ష్మి,ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను బాధితులకు పంపిణి చేయడం జరిగిందనీ మాజీఉపముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే,కడియం.శ్రీహరి తెలిపారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ఆలోచనఎల్లప్పుడూ నియోజక వర్గ అభివృద్ధిపైనే ఉంటుందని తెలిపారు.రఘునాథపల్లిమండలకేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలోని రైతువేదికలో గురువారం ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఈసందర్భంగా రఘునాథపల్లి మండలానికి సంబందించిన 32మంది కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు 32లక్షల 03వేల 712రూపాయల విలువ గల చెక్కులను అలాగే 40మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 16లక్షల 74వేల 500 రూపాయల విలువగల చెక్కులను మొత్తం 48లక్షల78వేల 212రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.కళ్యాణలక్ష్మి దరఖాస్తులను పెండింగ్లో ఉంచ కుండా వెంటవెంటనే పరిశీలించి త్వరిత గతిన దరఖాస్తుదారులకు ప్రభుత్వ ఆర్థిక సహాయం అందే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు నేరుగా ఆర్థిక సహాయం చేరే విధంగా అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. నిన్న అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్ వాస్తవానికి దగ్గరగా ఉందని3లక్షల4వేలకోట్ల బడ్జెట్లో కాంగ్రెస్పార్టీ ఇచ్చిన 6గ్యారెంటీల అమలుకు 56వేల కోట్లను కేటాయించిందని తెలిపారు. నియోజకవర్గానికి మంజూరయిన 3,500 ఇందిరమ్మ ఇళ్లతో పాటు అదనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో 1500ఇల్లు కేటాయిస్తానని హామీ ఇచ్చారని మొత్తం 5వేల ఇందిరమ్మ ఇల్లు ఉన్నాయన్నారు. ఎలాంటి రాజకీయాలకు తావు లేకుండా అత్యంత పారదర్శకంగా నిజమైన లబ్ధి దారులకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు కేటాయించనున్నట్లుస్పష్టం చేశారు. రాష్ట్ర బడ్జెట్లో సాగు నీటి రంగానికి పెద్ద పీట వేస్తూ 23 వేల కోట్ల నిధులు కటాయించిందని తెలిపారు. ఏడాది లోగ దేవాదుల పెండింగ్ పనులను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. వచ్చే వర్షాకాలం లోగ నియోజకవర్గం లోని ప్రతీ గ్రామానికి, ప్రతీ ఎకరానికి సాగు నీరు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు.16వ తేదీన నిర్వహించిన భారీ బహిరంగ సభను విజవంతం చేసిన నియోజకవర్గ ప్రజలకు, మహిళలకు,రైతులకు,యువతకు, పార్టీనాయకులకు,కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.ఇచ్చినటువంటి ఈప్రోత్సాహంతో రానున్న రోజులలలో నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని ఎక్కువ నిధులు తీసుకువచ్చే విధంగా కృషిచేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు, మండలనాయకులు,లబ్ధిదారులు, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

### మంద కృష్ణ పోరాట ఫలితమే..

# ఎస్సీ వర్గీకరణ ఆమోదం

◆ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పైస. రాజశేఖర్ మాదిగ

**జనగామ నవభూమి ప్రతిని మార్చ్ 20** గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సుదీర్ఘ కాలంతో మడమ తిప్పకుండా రాజీలేని పోరాటం చేయడం వల్లనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలోఎస్సీ వర్గీకరణ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదం పొందిందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పైస. రాజ శేఖర్ మాదిగ అన్నారుజఫర్ గడ్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహంముందు ఎస్సీ వర్గీకరణ ఆమోదం పొందడాన్నిస్వాగతిస్తూ ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్పీ ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులు రడపాక ఆదామ్ అధ్యక్షతన గురువారం మందకృష్ణ మాదిగచిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లను పంపిణి చేశారు బాణసంచాలను కాల్చుతూ ఆనంద సంతోషాలతో సంబరాలను చేసుకున్నారు అలాగే మాదిగ అమరుల కుటుంబాలను గుర్తు చేసుకుని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగాఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పైస రాజశేఖర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ లేకుంటే ఎస్సీ వర్గీకరణపోరాటంలేదన్నారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ ఆమోదం పొందడంద్వారా70ఏళ్లమాదిగల కళలు నెరవేరిందన్నారు. డా.అంబేద్కర్ దళితులకు రిజర్వేషన్లు అందిస్తే మంద కృష్ణ మాదిగ ఆరిజర్వేషన్లను దళితుల్లోని అన్ని కులాలకుఅందిస్తున్నారన్నారు. న్యాయమైన లక్ష్యంకోసం పోరాటాన్ని బలం చేస్తే ఏనాటి కైనా విజయం వరిస్తుందని ఎమ్మార్పీఎస్ ఉద్యమం రుజువు చేస్తుందని అన్నారు.మాదిగ అమరుల త్యాగాలు ఉద్యమం లక్ష్యం వైపు సాగేలా నడిపించాయని ,అమరులకు జోహార్లు తెలిపారు.ఎస్సీ వర్గీకరణ కోసం సహకరించిన పాత్రికేయ మిత్రులకు పోలీసు వారికి అధికారులకు అన్ని పార్టీలకు , సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల మహేష్ మాదిగ టీడీపీ జిల్లా %ంష% సెల్ కలకోటి రమేష్ మాదిగ టీడీపీ జిల్లా నాయకులు మాజీ వైస్ ఎంపీపీ కాసార్ల ఏలీయా మాదిగ బీజేపీ మండల మరపల్లి రవి మాదిగ బీజేపీ ఓబీసీ జిల్లా నాయకులు నేరెళ్ల రాజు ఉప్పుగల్ మాజీ సర్పంచ్ గాదె పాక చిరంజీవి మాదిగ కాంగ్రెస్ ఎస్సి సెల్ నాయకులు తాటికాయల రాజేందర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మండలఅధ్యక్షులు గాదెపాక మహేందర్ మాదిగ ఏంఎస్పీ మండల అధ్యక్షులు ఇల్లందుల రాంబాబు మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు చాడా ఏలీయా మాదిగ, మంద శ్రీనివాస్మాదిగ,ఎమ్మార్పీఎస్ ఘనపూర్ మండల అధ్యక్షులు గుర్రం నవీన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు అశోక్మాదిగ,ఏంఎస్పిమండలఉపాధ్యక్షులు ఇల్లందుల యాకనాథం మాదిగ, ఎడ్ల కొమురయ్య,ఎడ్ల శ్రీనివాస్ మాదిగ కలకోటి రాజశేఖర్ మాదిగ,గాదెపాక మధు మాదిగ గాదెపాక అజయ్ మాదిగ. సునీల్ మాదిగ టేకుల ప్రదీప్ గాదెపాక ప్రణీత్ మాదిగ బొందుగుల రాజేష్ మాదిగ గంగాధరి సురేష్ మాదిగ,శరత్ మాదిగ, కిరణ్కుమార్ మాదిగ పాల్గొన్నారు.



# చేనేత కళాకారులు కొండ లక్ష్మణ్ బాపూజీ అవార్డు దరఖాస్తు చేసుకోండి

**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 20** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం2025ఆగస్టు 07 జాతీయచేనేతదినోత్సవంపురస్కరించుకుని జిల్లాకు చెందిన చేనేత కళాకారులకు కొండ లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర అవార్డుప్రోత్సాహికుల నుండి దరఖాస్తు కోరుతున్నందున చేనేత కళాకారులు దరఖాస్తు చేసుకోవాలని చేనేత జౌళి శాఖ అధికారిణి చౌడేశ్వరి తెలిపారు.చేనేత డిజైనర్లలో వృత్తిలో నైపుణ్యత, ప్రత్యేకతల ఆధారంగా ఈ అవార్డు ఇవ్వడం జరుగుతుందని అవార్డ్ గ్రహీతలకు 25వేలునగదు,చేనేతశాలువా,మెమెంటోతో పాటు మెరిట్ సర్టిఫికెట్తో సత్కరించటం జరుగుతుందన్నారు.చేనేత కళాకారులు డిసెంబర్, 2024 నాటికి 30 సంవత్సరములు కలిగి చేనేత వృత్తిలో 10 సంవత్సరంల కన్నా తగ్గకుండా అనుభవం కలిగి ఉండాలని అలాగే చేనేత డిజైనర్లు 2024, డిసెంబర్ నాటికి 25 సంవత్సరంల వయసు కలిగి, చేనేత డిజైన్స్ రంగంలో 5 సంవత్సరములకు తగ్గకుండా అనుభవం కలిగి ఉండాలన్నారు.పై అర్హతలు కలిగిన చేనేతకళాకారులుపూర్తిచేసినదరఖాస్తులను ఏప్రిల్ 15వ తేదీలోగా చేనేత జౌళి శాఖ కార్యాలయంలో అందచేయాలని, ఇతర వివరములకు కార్యాలయంలో సంప్రదించా లన్నారు.

# పదో తరగతి పరీక్షల నిర్వహణకు జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు

## అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో

**మహబూబాబాద్ టౌన్ మార్చి 20, నవభూమి:** జిల్లాలో పదవ తరగతి పరీక్షలు సజావుగా సాగేందుకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు. గురువారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో మహబూబాబాద్, కేసముద్రం, ఇనుగుర్తి మండలాల్లోని పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు, సీసీ కెమెరాలు, త్రాగునీరు, విద్యుత్ సరఫరా వంటి అంశాలపై పర్యవేక్షణ నిర్వహించారు. పరీక్షల సమయంలో ఎలాంటి అంతరాయం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.పరీక్ష సమయంలో పరిసర ప్రాంతాల్లో జిరాక్స్ సెంటర్ల మూసివేత, 144 సెక్షన్ అమలు, భద్రతపై తహసిల్దారులు, చీఫ్ సూపరింటెండెంట్లు, విద్యాశాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని, అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. పరీక్ష సమయాల్లో విద్యార్థులకు సౌకర్యంగా బస్సులను టైమ్ టు టైమ్ నడిపేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.





## బిసి రిజర్వేషన్,ఎస్సీ వర్గీకరణ ఆమోదంపై

# మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి
- రాహుల్ గాంధీ,రేవంత్ రెడ్డి,శ్రీధర్ బాబుల చిత్రపటాలకు పాలాభిషేకం



**కాటారం,మార్చి 20 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో గురువారం రోజు ఉదయం మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో రాజీవ్ యువ వికాసం, బిసి రిజర్వేషన్ బిల్లు,ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీ లో ఆమోదం పొందిన సంధర్భంగా రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి,శ్రీధర్ బాబు ల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సంధర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ లో బీసీ కులగణన చేసి రిజర్వేషన్ బిల్లు ను,ఎస్సీ వర్గీకరణ ను బిల్లు ను చట్టం వేసి ఆమోదం తెలిపిందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తర్వాత రాహుల్ గాంధీ కళలను సహకారం చేస్తూ దేశంలో ఎక్కడ జరగని విధంగా తెలంగాణ రాష్ట్రంలో బీసీ,బడుగు, బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలిచిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు.బీసీ లకు అవకాశాలు కల్పిస్తూ,42 శాతం రిజర్వేషన్ లు కల్పించి చట్ట సభల్లో ఆమోదం తెలపడంతో బడుగు బలహీన వర్గాలకు సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యమని మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య అన్నారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు,ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు కు,మంత్రి పొన్నం ప్రభాకర్ లకు కృతజ్ఞతలు తెలియజేసారు.



చారిత్రాత్మక బీసీ బిల్లును ప్రవేశ పుడుతున్న కాంగ్రెస్ తో బిఆర్ఎస్,బీజేపీ పార్టీలు కలిసి రాకపోతే బీసీ సామాజిక వర్గం ఆ పార్టీలను ఎన్నటికీ క్షమించదని అన్నారు.నిజంగా బీసీ లకు న్యాయం చేయాలని ఆ పార్టీలకు ఉంటే దీన్ని కేంద్రంలో కూడా ఆమోదించేలా బీజేపీ అధిష్టానాన్ని ఒప్పించాలని అన్నారు.ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న ఎస్సీ వర్గీకరణ బిల్లు కూడా చట్ట సభల్లో ఆమోదం పొందడం హార్శనీయమని నాయకులు అన్నారు.రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా కూడా చాలా మంది యువకులు, నిరుద్యోగులకు ఉపయోగకరంగా ఉంటుందని,ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసు కోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వే ము నూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పంత కాని సమ్మయ్య,మాజీ ఎంపీటీసీ జాడి మహేశ్వరి,మంథని నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీమల సందీప్, మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు చీటూరి మహేష్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు,యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు పాల్గొన్నారు.

# రాజపేట పాఠశాలలో ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ

**మంగపేట, మార్చి 20(నవభూమి):** పిఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ రాజుపేట ఉన్నత పాఠశాలలో టీం సూర్య అన్న ఆధ్వర్యంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ రాష్ట్ర సెక్రటరీ సూర్య ఆదేశాలతో పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ మరియు స్టేషనరీస్ ను పంపిణి కార్యక్రమం గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు బాలాజీ అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంలో విద్య దాత సూర్య ఆధ్వర్యంలో సొంతంగా 55 సెట్స్ ఎగ్జామినేషన్ ప్యాడ్స్ మరియు స్టేషనరీస్ ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి సూర్య తన సందేశాన్ని విద్యార్థులకు అందించారు. మన రాజపేట గ్రామము లో చదువుతున్న నిరుపేద, బడుగు, బలహీన, విద్యార్థులు సంబంధించిన ప్రాంతం కావున అందరూ చదువులో వెనుకడుగు వేయకుండా ముందడుగు ఉండే విధంగా బాగా చదువుకొని పదవ తరగతి పరీక్షలలో మంచి ర్యాంకులు సాధించాలని ఇష్టంగా కష్టపడి చదవాలని మన గ్రామానికి, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు వచ్చే విధంగా పరీక్షలో మంచిగా రాసి జిల్లాలో, రాష్ట్రంలో మంచి ర్యాంకులు సాధించాలని ఆ భగవంతుని కోరుకుంటున్నానని సూర్య తన సందేశంలో



తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ సుమతి, పాఠశాల పూర్వ విద్యార్థులు సమ్మయ్య, ఎండి మహరాజ్, రామ్ రెడ్డి, నాగేశ్వరరావు, తదితరులుగారు పాల్గొన్నారు.

# 10వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు

**మహాముత్తారం మార్చి20 నవభూమి:** రాష్ట్రవ్యాప్తంగా రేపటినుండి ప్రారంభమయ్యే 10వ తరగతి పరీక్షలు రాయబోతున్న ప్రతి విద్యార్థికి హృదయపూర్వక శుభాకాంక్షలని రాష్ట్ర కాంగ్రెస్ యూత్ లీడర్ నేతకానీ జాతీయ యువజన అధ్యక్షులు గోమసె సచిన్ నేత ఒక ప్రకటనలో తెలిపారు. ఎంతో ప్రాధాన్యత గల పదవ తరగతి పరీక్షలు రేపటి నుండి ప్రారంభమై ఏప్రిల్ 4 వరకు ఉదయం 9:30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12:30 నిమిషాల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 10వ తరగతి పరీక్షలు ప్రతి విద్యార్థి జీవితానికి మైలురాయి అని, ఈ మైలురాయిని అధిగమించడానికి మీరు ఎంత దృఢంగా నిలబడతారో తదుపరి మీ ఉజ్వల భవిష్యత్తు అంతగా ఆధారపడి ఉంటుందని సచిన్ నేత తెలిపారు. విద్యార్థులు ఈ పరీక్షల సమయంలో ధైర్యంతో, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయడం ద్వారా విజయం సాధించగలరని ఆయన తెలిపారు. పరీక్షల్లో విజయానికి ప్రణాళిక బద్ధంగా చదివి, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. పరీక్షలు అంటే భయపడకుండా అన్ని ప్రశ్నలకు మంచిగా స్పష్టంగా సమాధానాలు రాయాలని సూచించారు. మానసిక ఒత్తిడిని అధిగమించి, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన తెలిపారు. విద్యార్థులందరూ పరీక్షా కేంద్రాల వద్దకు సకాలంలో చేరుకునేలా అవసరమైన మార్గాల్లో బస్ సర్వీస్ లు నడిపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాయడానికి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సచిన్ గొమాస తెలిపారు. విద్యార్థులందరూ 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా రాయాలని తద్వారా నూరు శాతం ఫలితాలు సాధించి రాష్ట్రంలో ఉత్తీర్ణత శాతంలో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలపాలని రాష్ట్ర కాంగ్రెస్ యూత్ లీడర్, నేతకానీ జాతీయ యువజన సంఘం అధ్యక్షులు గోమాసె సచిన్ నేత కోరారు.



# నేటి నుంచి 'పది' పరీక్షలు

## మండలంలో 3 పరీక్షా కేంద్రాల ఏర్పాటు

## హాజరుకానున్న 380 మంది విద్యార్థులు

## మంగపేట మండల విద్యాశాఖ అధికారిని మేనక



**మంగపేట, మార్చి 20(నవభూమి):** మంగపేట మండలంలోని పదవ తరగతి పరీక్షలు సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. నేడు అనగా 21 మార్చి 2025 శుక్రవారం ఉదయం తొమ్మిది గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు పదో తరగతి పరీక్షలు ప్రారంభమవుతాయి కావున విద్యార్థులంతా ఉదయం 9 గంటల వరకు పరీక్ష జరుగు ఎగ్జామ్స్ సెంటర్ కు తప్పనిసరిగా హాజరు కాగలరు. మంగపేట మండలంలో జడ్పీహెచ్ఎస్ కమలాపూర్ నందు 150 మంది విద్యార్థిని విద్యార్థులు మరియు తొమ్మిది మంది ఇన్విజిలేటర్లు ఒక్క సిఎస్ ఒక డీఈవోలు అలాగే జడ్పిహెచ్ఎస్ మంగపేట సెంటర్ నందు 131 మంది విద్యార్థులు 9 మంది ఇన్విజిలేటర్లు ఒక సిఎస్ ఒక డియో మరియు జెడ్పిహెచ్ఎస్ రాజపేట యందు 99 మంది విద్యార్థులు ఏడుగురు ఇన్విజిలేటర్లు ఒక సిఎస్ మరియు ఒక డి ఓ పరీక్షలు జరుగు సమయం నందు పరీక్ష హాలుకు కిలోమీటర్ దూరం నందు అన్ని జిరాక్స్ సెంటర్లు బంద్ చేయవలసిందిగా తెలియజేస్తున్నాం పరీక్ష హాల్ నందు విద్యార్థులకు త్రాగునీరు, ధారాళంగా కాంతి వచ్చుటకు ట్యూబ్ లైట్స్, ఫాన్స్ విద్యార్థులకు మూత్రశాలలు విద్యార్థులు ప్రశాంతంగా ఎగ్జామ్ రాయుటకు అన్ని వసతులు ఏర్పాటు చేయడం జరిగినది అని మండల విద్యాధికారిని పి మేనక ఒక ప్రకటనలో తెలియజేసినారు.పరీక్షల నిర్వహణలో విద్యాశాఖ, పోలీసుశాఖ, వైద్య ఆరోగ్య శాఖ, ఆర్టీసీ, పంచాయతీ రాజ్ శాఖలను భాగస్వామ్యం చేశారు.

# జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ట్రైబల్ వెల్ఫేర్ క్రీడాకారుడు ఎంపిక



**కాటారం,మార్చి 20 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బల్ అసోసియేషన్ ఆద్వర్యంలో జనవరి 18 నుండి 20 వరకు కరీంనగర్ జిల్లా లో జరిగిన 46 వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్స్ యూ/19 ఇయర్స్ బాయ్స్ హ్యాండ్ బాల్ చాంపియన్షిప్ 2024 లో కరీంనగర్ జట్టు ప్రథమ స్థానం పొంది జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది.తెలంగాణ జట్టు తరుపున టీ.జితేందర్ సెకండ్ ఇయర్స్ ట్రైబల్ వెల్ఫేర్ క్రీడాకారుడు అత్యంత ప్రతిభ కనబరిచి జనవరి 26 నుండి 30 వరకు బీహార్ లోని లో జరిగే (ఎచ్ఎఫ్ఐ )జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వీర్ల వెంకటేశ్వర రావు,బాసర వేణి,లక్ష్మణ్ లు తెలిపారు.వీరి.ఎంపిక పట్ల కళాశాల ప్రిన్సిపాల్ ఎచ్. రాజేందర్,వైస్ ప్రిన్సిపాల్ మాధవి, వెంకటయ్య,పిడి మహేందర్,పిఈటి శ్రీనివాస్, కోచ్ వెంకటేష్,డిప్యూటీ వార్డెన్ నరేష్,ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసి శు భాకాంక్షలు తెలియజేసారు.

# 10వ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం



**మహాముత్తారం మార్చి20 నవభూమి:** మహాముత్తారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు పరీక్షల నిర్వహణ అధికారి చీఫ్ సూపర్డెంట్ బద్దుల తిరుపతి తెలియజేశారు. విద్యార్థినీ విద్యార్థులు స్వేచ్ఛగా పరీక్షలు రాసేందుకు అనుగుణంగా అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహాముత్తారం 08015 పరీక్ష కేంద్రంలో మొత్తం 154 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని వసతి సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ మహాముత్తారం ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు హట్కర్ దేవి సింగ్, సీనియర్ ఉపాధ్యాయులు జాటోత్ రాంసింగ్ పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో నైపుణ్యాల

# వెలికితీసే వేదికగా యువ ఉత్సవ్

- ◆ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని జేఎన్టీయూహెచ్ కళాశాలలో యువ ఉత్సవ్
- ◆ నెహ్రూ యువకేంద్రం, మై భారత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ ◆ డీఎస్పీ శ్రీనివాస్ ప్రశంస

**మహబూబాబాద్ టౌన్ మార్చి 20, నవభూమి:** విద్యార్థులు, యువతలో నైపుణ్యాలను వెలికితీసే వేదికగా నెహ్రూ యువకేంద్రం, మై భారత్ ఆధ్వర్యంలో నిర్వహించిన యువ ఉత్సవ్ విశేష ఆదరణ పొందింది. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని జేఎన్టీయూహెచ్ కళాశాలలో గురువారం ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా డీఎస్పీ శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థులు విద్యా సంబంధిత అంశాలతో పాటు ఇతర రంగాల్లోనూ నైపుణ్యాలు పెంపొందించుకోవాలని సూచించారు. యువ ఉత్సవ్ విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు దోహదపడుతోందని ఆయన ప్రశంసించారు.నెహ్రూ యువకేంద్ర మై భారత్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ మాట్లాడుతూ, పంచప్రాణ్ అంశాలతో ఏడు విభాగాల్లో పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. భారత ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా నిలిచేందుకు యువత కీలక పాత్ర పోషించాలనే ఉద్దేశంతో ఈ ఉత్సవ్ నిర్వహిస్తున్నట్లు వివరించారు.సీడబ్ల్యూసీ చైర్పర్సన్ నాగవాణి మాట్లాడుతూ, గెలుపోటములను పట్టించుకోకుండా ఉత్సాహంగా పాల్గొనడం సంతోషకరమని, యువత ఈ తరహా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.జేఎన్టీయూహెచ్ వైస్ ఛాన్సలర్ కిషన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు పోటీ పరీక్షలు, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి పెడితే మెరుగైన భవిష్యత్తు సాధించగలరని పేర్కొన్నారు.జిల్లా సైన్స్ అధికారి అప్పారావు విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి సర్టిఫికెట్లు అందజేశారు. మహబూబాబాద్ యువత తమ ప్రతిభను ఈ ఉత్సవ్‌లో చాటుకోవడం






హర్షించదగిన విషయం అని ఆయన ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో యూత్ క్లబ్ అధ్యక్షులు, విద్యార్థులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# గిరిజన హామీలు తుంగలో తొక్కిన బడ్జెట్

- ◆ తెలంగాణ రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు భూక్య సురేందర్ రాథోడ్ నాయక్

**రాయపర్తి మార్చి 19( నవభూమి ):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో గిరిజనులకు అనేక హామీలు ఇచ్చింది. సమ్మక్క సారక్క పథకం కింద ప్రతి గిరిజన తండా,గూడెం పంచాయితీలకు 25 లక్షలు ఇస్తామన్నారు. అంబేద్కర్ అభహస్తం కింద ప్రతి ఎస్టీ కుటుంబానికి 12 లక్షల ఆర్థిక సాయం అందిస్తామన్నారు. పెండింగ్‌లో ఉన్న పోడు భూములకు హక్కు పత్రాలు ఇస్తామన్నారు. మైదాన ప్రాంతాల్లో ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన ఐదు ఐటిడిఏ లను ఏర్పాటు చేస్తామన్నారు.అధికారంలోకి వచ్చిన మొదటిసారి పూర్తిస్థాయి బడ్జెట్లో గిరిజనులకు ఇచ్చిన హామీల గురించి బడ్జెట్ ప్రసంగంలో కానీ కేటాయింపుల్లో గాని లేకపోవడం గిరిజనులను మోసం చేయడమే.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025 26 మొత్తం రాష్ట్ర బడ్జెట్ 3,04,965 లక్షల కోట్లలో రెవెన్యూ బడ్జెట్ 2,26,982 కోట్లలో గిరిజన జనాభా నిష్పత్తి ప్రకారం గిరిజన సబ్ ప్లాన్ కు 22,698 కోట్లు న్యాయంగా రావాల్సి ఉండగా కేవలం 17, 169 కోట్లు మాత్రమే కేటాయించి గొప్పగా కేటాయించామని చెప్పడం హాస్యాస్పదం.ఈ నిధుల్లో కూడా గిరిజనుల అభివృద్ధికి నేరుగా ఖర్చు అయ్యే నిధులు కావు. ఇందులో గిరిజన సంక్షేమశాఖ కింద కేటాయించిన 6860 కోట్లు మాత్రమే గిరిజనుల అభివృద్ధికి ఖర్చు అవుతాయి. మిగిలిన 10 వేల కోట్లకు పైగా 32 శాఖల కింద చూపిన లెక్కలు అంకెలు సంకేలే తప్ప గిరిజనుల అభివృద్ధికి ఏమాత్రం ఖర్చు కావు. గతేడాది బడ్జెట్లో 17, 065 కోట్లు కేటాయించగా ఈ ఏడాది కేవలం 104 కోట్లు మాత్రమే పెంచడం హాస్యాస్పదం.ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క ప్రసంగంలో గిరి వికాసం కింద 2.1 మంది పోడు భూముల రైతులకు నాలుగేళ్లలో 12,600 కోట్లతో సౌర పంపు సెట్ల ద్వారా సాగునీటి సౌకర్యం కల్పిస్తామన్నారు. కానీ పోడు భూముల్లో రైతులకు గిట్టుబాటు అయ్యే పంటలకు ప్రోత్సహకాలు ఇస్తామని చెప్పకుండా అటవీ ఉత్పత్తుల తోటల పెంపకానికి ప్రోత్సహిస్తామని చెప్పడంలో ఆంతర్యం ఏమిటో స్పష్టత ఇవ్వాలి. పోడు భూముల్లో అటవీ శాఖ జోక్యాన్ని పెంచి క్రమంగా పోడు భూములను లాక్కునే ప్రయత్నంమా అనే అనుమానాలు కలుగుతున్నాయి. గ తేడా అది ట్రైకా రుణాలకు 360 కోట్లు కేటాయిస్తే ఈ బడ్జెట్లో 300 కోట్లకు తగ్గించింది. ఇవి పాత బకాయిలు చెల్లించడానికి కూడా సరిపోవు. ఇప్పటికే 30 వేల మంది గిరిజన లబ్ధిదారులకు 219 కోట్లు చెక్కుల రూపంలో చెల్లించాల్సినవి చెల్లించకుండానే హడావిడిగా ట్రై కార్ సంస్థ రుణాలను రాజీవ్ యువ వికాసం పథకంలో విలీనం చేస్తూ 1360 కోట్లు కేటాయించడం పాత లబ్ధిదారుల్లో ఆందోళన కలిగించే అంశం. గిరిజన సంక్షేమ శాఖకు కేటాయించిన నిధుల్లో సైతం 50 శాతం నిధులు మౌలిక సదుపాయాలు, భవనాల నిర్మాణాల పేరుతో కాంట్రాక్టర్ల జోబులు నింపేందుకు కేటాయించారు. గిరిజన ప్రాంతాల్లో తండాలు, గూడాలకు కరెంటు, రోడ్లు, మంచినీరు వంటి మౌలిక సదుపాయాలకు అధికంగా నిధులు కేటాయించాల్సిన ప్రభుత్వం గిరిజన ఆవాసాల్లో బీటీ రోడ్ల నిర్మాణానికి కేవలం 400 కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుంది.



అంతరిస్తున్న ఫీవీటీజీ గిరిజన తెగల నివాసం ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి కేవలం 50 కోట్లు మాత్రమే కేటాయించడం అన్యాయం. షెడ్యూల్ ప్రాంతంలో గత అనేక సంవత్సరాలుగా నిధుల లేమితో సతమతమవుతున్న ఐటీడీఏల భివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన ప్రభుత్వం కేవలం 75 కోట్లు కేటాయించడం గిరిజనుల పట్ల చిత్తశు ద్ధిని తెలియజేస్తున్నది. అని తెలంగాణ రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షుడు భూక్య సురేందర్ రాథోడ్ తెలియజేశారు.

## పడాల రాజుపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

**మహబూబాబాద్, నవభూమి , మార్చ్ 20:-** ఇవ్వని డబ్బులను ఇవ్వాలని ఓ యువకున్ని డిమాండ్ చేస్తూ, అక్రమంగా మిల్లులోకి చొరపడి కులం పేరుతో దూషించిన వ్యక్తిపై కేసముద్రం పోలీసులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు బాధితుడు తెలిపాడు. ఈ సందర్భంగా గురువారం నాడు కేసముద్రం మండల కేంద్రంలో పత్రికా విలేకరులతో బాధితుడు బిర్రు జీవన్ మాట్లాడారు.. పెద్దకోరుపోలు గ్రామానికి చెందిన చెరుకు యాకాంత్,పడాల రాజుతో పాటు మరో ముగ్గురు వ్యక్తులు కలిసి జరగని నగదు లావాదేవీ జరిగినట్లుగా చిత్రీకరణ చేసి డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారని తెలిపారు. చీటింగ్ చేయడమే కాకుండా చాలా సందర్భాలలో పంపని డబ్బులను పంపినట్లుగా ఇస్తావా చస్తావా అని భయభ్రాంతులకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తన మిల్లు వద్ద పనులలో నిమగ్నమైన సందర్భంలో అక్రమంగా మిల్లులోకి ప్రవేశించి కులం పేరుతో దూషించడమే కాకుండా ఫర్నిచర్ ని ధ్వంసం చేశారని పేర్కొన్నారు. దీంతో పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా బాధితుడు తెలిపాడు.

## బానోతు బికి పార్థివ దేవానికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు



**రాయపర్తి మార్చి 19(నవభూమి):** రాయపర్తి మండలం జయరాం తండా గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ బానోత్ రవి నానమ్మ బానోత్ బీకి ఆనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహానికి,పూలమాలలు వేసి నివాళు లర్పించి,అంతిమయాత్రలో పాల్గొన్ని, ప్రగాఢ సానుభూతి తెలీయజేసిన...బి మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి గారీ వెంటమండల పార్టీ ఉపాధ్యక్షుడు భూక్య సమ్మయ్య మండల నాయకులు:- వెంకన్న,తాండాల యాకయ్య,భూక్యా రామాదాసు,భాధవత్ సోమన్న,లక్ష్మాణ్, సన్నూర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గడ్డమీధీ శ్రీకాంత్,భాధవత్ లాక్ పతి,గుగులోత్ రమేష్,లక్ష్మాణ్,గుగులోత్ శెంఖర్ ,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు బియ్యం, నూనె పంపిణీ చేసిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి మార్చి 20 (నవభూమి ):** రాయపర్తి మండలం కోలన్ పల్లిగ్రామంలో నిరుపేద కుటుంబనికి చెందిన నాగండ్ల వెంకన్న ఇటీవల అనారోగ్యం తో మరణించగా, ఈ రోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ పంపిణి చేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి ఈ సహాయన్ని వారి కుటుంబ సభ్యులకు పంపిణి చేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ అధికార ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,స్థానిక నాయకులు అయిన చిట్యాల వెంకన్న, బిఆర్ఎస్ గ్రామ పార్టీ ముఖ్య నాయకులు వంగాల నర్సయ్య, తోట నర్సింగం, కొమ్ము రాజు, సోమునారీ, యాదగిరి, యోగానందు, వెంకన్న, సోమయ్య,
తదితరులు పాల్గొన్నారు.



### తాగునీటి సరఫరాకు రూపొందించిన కార్యాచరణ

# ప్రణాళికను అమలు చేయాలి

- జిల్లాలో 97 శాతం పన్నుల వసూలు పూర్తి
- మంచి నీటి ఎద్దడి నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి
- వడదెబ్బకి గురికాకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 20** క్షేత్రస్థాయిలో తాగునీటి సరఫరాకు రూపొందించిన కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని లి. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. గురువారం,సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలోఅదనపుకలెక్టర్(స్థానికసంస్థలు) పింకేశ్కుమార్, డీసీపీ రాజమహేంద్రనాయక్ లతో కలిసి జిల్లా కలెక్టర్ ఎంపిడిఓలు తహసీల్దార్లు, ఎంపీఓలు,ఎంఏఓలు, మండల ప్రత్యేక అధికారులు, మిషన్ భగీరథ, గృహ నిర్మాణ, పంచాయతీ రాజ్ శాఖల డీఈలు, ఈఈలు, ఏఈలతో వడదెబ్బ, తాగునీరు, సాగునీరు, ఉపాధిహామీపనులు,ఎల్ఆర్ఎస్ ప్రక్రియ, ఇందిరమ్మ ఇళ్లు, తదితర అంశాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎండల తీవ్రత దృష్ట్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కలెక్టర్ మాట్లాడుతూ,ఎండలుమొదలైననేపథ్యంలో వడదెబ్బ తగలకుండా తగిన రక్షణ చర్యలు తీసుకోవాలనే అంశంపై విస్తృత ప్రచార కార్యక్రమాలుచేపట్టాలన్నారు. జిల్లా,మండల స్థాయిలోని ప్రతికార్యాలయంలో బస్టాండ్ల వద్ద, రైల్వే స్టేషన్ పరిధిలో, ఇలా అధిక రద్దీ ఉండే ప్రాంతాల్లో సిబ్బందిని నియమించి చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. మండల స్థాయిలో ప్రత్యేక అధికారులు సమన్వయ సమావేశాన్ని నిర్వహించాలని, జిల్లాలో వడగాలులతో ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పనులు ఉదయం 11 గంటల వరకు పూర్తి కావాలన్నారు. ప్రతీ గ్రామ పంచాయతీకి వంద ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపించాలని, అన్నిప్రభుత్వ కార్యాలయాల్లో, ఉపాధి హామీ పనులు జరిగే ప్రాంతాల్లో ఈ ఓఆర్ఎస్ప్యాకెట్లను సరిపడాఅందుబాటులో ఉంచాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీపనులు,మున్సిపల్,గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులు, వ్యవసాయ కూలీలు, తదితర క్షేత్రస్థాయిలో విధులునిర్వహిస్తున్న కూలీలు ఎండ దెబ్బ తగలకుండా జాగ్రత్త వహించాలన్నారు. అన్ని ఆసుపత్రుల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు,తర్మోమీటర్లు, మందులు, ఫ్లూయిడ్స్, ఐస్ ప్యాక్స్, బీపీ ఆపరేటర్స్, అంబులెన్స్ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. చిన్నారులు, గర్భిణీలదృష్ట్యా ప్రతిఒక్క అంగన్వాడీ కేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించాలన్నారు. పరిశుభ్రత పాటించాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ స్థాయిలోచలివేంద్రాలనుఏర్పాటుచేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే చలి వేంద్రాల వద్ద పరిశుభ్రత పాటించాలని, తాగునీరు,గ్లాసులు,కుండలు,వాటిపై ప్లేట్లు ఉండాలని, అవన్నీ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఎంత మాత్రం కూడా నిర్లక్ష్యం తగదని కలెక్టర్ తెలిపారు. సాగునీటికి సరిపడా నీటిని అందించాలన్నారు. జిల్లాలో ఎక్కడా కూడా నీటి మళ్లింపు లేకుండా చివరి ఆయకట్టు వరకు సాగుకు నీటిని అందించాలన్నారు. మండల స్థాయిలో సమావేశాలను నిర్వహించి, సాగునీటిపై క్షేత్రస్థాయిలో పరిశీలించి, రోజూ వారీగా నివేదికను సమర్పించాలన్నారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలన్నారు. తహసీల్దార్లు, ఎంపీడీఓలు వారి పరిధిలో గల ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియను సజావుగా నిర్వహించి, త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈప్రక్రియపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, దరఖాస్తుదారులు 25 శాతం రాయితీని వినియోగించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఎంపీడీఓకార్యాలయంలో గల ప్రజాపాలన సేవా కేంద్రాల్లో కూడా ఈ ఎల్ఆర్ఎస్రుసుమునుచెల్లించవచ్చున్నారు. ఇందిరమ్మ ఇళ్ల మార్కింగ్ విధానాన్ని సత్వరమే పూర్తిచేయాలన్నారు. మొదటి విడతలో మండలానికి ఒక గ్రామం చొప్పున మంజూరైన ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం అయ్యేలా చూడాలన్నారు. ఇళ్ల నిర్మాణానికి ఇప్పటి వరకు మార్కింగ్ ఇచ్చిన వాటికి గ్రౌండింగ్ పూర్తి చేయాలని సూచించారు. నిరంతరం తాగునీటి సరఫరాఅందించాలనీ ఆన్నారు. వేసవికాలందృష్ట్యా రూపొందించిన కార్యాచరణ ప్రణాళికనుఅమలు చేయాలని, తాగునీటిసరఫరా నిరంతరం అందించాలనీ ఆన్నారు. తాగునీరుకు ఇబ్బంది లేకుండా మరమ్మతులు చేపట్టాలని, తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తాగునీరు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. పంచాయతీ కార్యదర్శులతో సమీక్షించి, ప్రతి రోజూ ధృవీకరణ నివేదికను ఇవ్వాలని, తాగునీటికి సంబంధించిన ఏడు రిజిస్టర్ లను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఉపాధి హామీ కింద సీసీ రోడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలనీ ఆన్నారు. ఏప్రిల్1నుంచి కొత్తసీజన్ప్రారంభం కానుందని, వంద రోజుల పని దినాలను కూలీలకు ఖచ్చితంగా కల్పించాలన్నారు., ఈనెల చివరిలోగా ఉపాధి హామీ కింద పెండింగ్ పనులన్నీ పూర్తి చేయాలనీ, ప్రథమంగా ఉపాధి హామీ కింద సీసీ రోడ్ల నిర్మాణ పనులను వేగవంతంచేసి, త్వరిత గతిన పూర్తిచేయాలని సూచించారు. వంద శాతం పన్నులు వసూలు చేయాలన్నారు. జిల్లాలో 97 శాతం పన్నులు వసూలైనట్లు కలెక్టర్ తెలిపారు. ఈపన్ను వసూళ్లలో జిల్లా మొదటి స్థానంలో ఉందన్నారు. ఈనెల 30 వరకు 100 శాతం వసూళ్లు పూర్తవ్వాలని అధికారులను ఆదేశించారు. దుకాణాలు, హెూటళ్ళు, రెస్టారెంట్ల యజమానులు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని, లేదంటే చట్ట ప్రకారం చర్యలు చేపట్టి దుకాణాలను మూసి వేయాలన్నారు. సంబంధిత పన్ను వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని సూచించారు. అంతకుముందు హీట్ స్ట్రోక్పై తీసుకునే జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే హీట్ స్ట్రోక్ కు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసమావేశంలో డిపివో స్వరూప, డీఏఓ రామారావునాయక్, గృహనిర్మాణ శాఖ పీడీ మాతృనాయక్, డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, ఏసిపిలు భీం శర్మ, నర్సయ్య, ఇతర పోలీసు అధికారులు, సంబంధిత వివిధ శాఖల అధికారులు, అన్ని మండలాల ఎంపిడిఓలు, ఎంపీవోలు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.



# పడాల రాజుపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

**కేసముద్రం-నవభూమి:** ఇవ్వని డబ్బులను ఇవ్వాలని ఓ యువకున్ని డిమాండ్ చేస్తూ, అక్రమంగా మిల్లులోకి చొరపడి కులం పేరుతో దూషించిన వ్యక్తిపై కేసముద్రం పోలీసులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు బాధితుడు తెలిపాడు. ఈ సందర్భంగా గురువారం నాడు కేసముద్రం మండల కేంద్రంలో పత్రికా విలేకరులతో బాధితుడు బిర్రు సందీప్ మాట్లాడారు.. పెద్దకోరుపోలు గ్రామానికి చెందిన చెరుకు యాకాంత్,పడాల రాజుతో పాటు మరో ముగ్గురు వ్యక్తులు కలిసి జరగని నగదు లావాదేవీ జరిగినట్లుగా చిత్రీకరణ చేసి డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారని తెలిపారు. చీటింగ్ చేయడమే కాకుండా చాలా సందర్భాలలో పంపని డబ్బులను పంపినట్లుగా ఇస్తావా చస్తావా అని భయభ్రాంతులకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తన మిల్లు వద్ద పనులలో నిమగ్నమైన సందర్భంలో అక్రమంగా మిల్లులోకి ప్రవేశించి కులం పేరుతో దూషించడమే కాకుండా ఫర్నిచర్ ని ధ్వంసం చేశారని పేర్కొన్నారు. దీంతో పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా బాధితుడు తెలిపాడు...

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు

## రాష్ట్ర బడ్జెట్‌లో మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట

## తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు

**కాటారం,మార్చి 20 నవభూమి ప్రతినిధి:** కాటారం మండలంలోని బిఎల్ఎం గార్డెన్ లో గురువారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో రాష్ట్ర పరిశ్రమలు,ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. స్థానిక ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రంజాన్ మాసం త్యాగం,సహనానికి ప్రతీక అని, సమాజంలో ఐక్యత,ప్రేమ, సౌభ్రాతుత్వాన్ని పెంపొందించే పర్వ దినమని తెలిపారు. ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందని,రాష్ట్రంలోని ముస్లిం సోదరుల అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తామని అన్నారు. శాసనసభలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో మైనార్టీల సంక్షేమం కోసం భారీగా నిధులు కేటాయిస్తూ పెద్దపీట వేసినట్టు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. గురువారం కాటారంలో ముస్లిం సోదరులకు ప్రభుత్వం తరఫున ఇచ్చిన ఇఫ్తార్ విందులో ముఖ్యఅతిథిగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ ప్రవీణ్ ఖరే,కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ పాల్గొన్నారు. ప్రభుత్వ హయాంలో మైనార్టీల సంక్షేమానికి భారీగా నిధులు కేటాయిస్తున్నామని, ప్రభుత్వ సంక్షేమ పథకాల ను మైనార్టీలకు అమలు చేస్తామని ,ఇల్లు లేని వారికి గృహాలు మంజూరు చేస్తూ కలిసే సౌకర్యాలు కల్పిస్తామని శ్రీధర్ బాబు అన్నారు. గ్రామాలలో మసీదుల నిర్మాణంతో పాటు ముస్లిం సోదరుల సమస్యలను పరిష్కరించే విధంగా ముందుకు వెళ్తామని మంత్రి అన్నారు. రాష్ట్ర ,జిల్లా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే,సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,ట్రేడ్ కార్పోరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు,కాటారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేమునూరీ ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య నాయకులు ఐనేని నవీన్ రావు,వొన్న వంశ వర్ధన్ రావు,చల్లా జక్కిరెడ్డి,కుంభం రమేష్ రెడ్డి,కొట్టే శ్రీహరి,కదారి విక్రమ్, తాజా మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి అజీజ్,ఎండి చోటే మియా,దాదా మియా ముస్లిం సోదరులు,ముస్లిం మత పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.





## టీఎన్జీఓస్ ఆధ్వర్యంలో నిర్వహించిన

# ఇఫ్తార్ వేడుకలో పాల్గొన్న కలెక్టర్








**జనగామ నవభూమి ప్రతినిధి మార్చి 20** సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశమందిరంలోటీఎన్జీఓస్ఆధ్వర్యంలో గురువారంనిర్వహించిన ఇఫ్తార్ వేడుకలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ కుటుంబసభ్యులతో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ దంపతులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెలాఖరులో రంజాన్, ఉగాది పండగలు ఒకే రోజు వ్యవధిలో ఉన్నందున ఆనందోత్సాహాలతో జరుపు కోవాలన్నారు. ప్రభుత్వ పథకాల అమల్లోనే కాకుండా గవర్నర్, సీఎం పర్యటన కార్య క్రమాలను కూడా విజయవంతంగా పూర్తి చేయడంలో అన్ని శాఖల అధికారులు ఎంతగానో కృషి చేశారన్నారు. ఇటువంటి వేడుకలతో అధికారులమధ్య స్నేహపూర్వక సత్సంబంధాలు నెలకొంటాయని తెలిపారు. అదేవిధంగా అందరు కుటుంబ సభ్యులుగా మెలగడానికి ఇలాంటి వేడుకలు గొప్ప అవకాశమని వెల్లడించారు. ఈ సందర్భంగా మత పెద్ద అబ్దుల్ హఫీజ్, కలెక్టరేట్ ఉద్యోగులతో కలిసి కలెక్టర్ ప్రత్యేక ప్రార్థనలు (నమాజ్)చేశారు. ఈకార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీవో గోపీరాం, టీఎన్జీఓస్ అధ్యక్షుడు ఖాజా, కలెక్టరేట్ ఏఓ మన్సూర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి అసమర్థ పాలనకు

# నిదర్శనం ఈ బడ్జెట్

- ◆ ఆరు గ్యారంటీ లను తుంగలో తొక్కి కాంగ్రెస్ కార్యకర్తల జేబులు నింపే కుట్ర
- ◆ యువ వికాసంలో విద్యార్థులకు బదులు కాంగ్రెస్ కార్యకర్తలు
- ◆ తెలంగాణ ప్రజలను నట్టేట ముంచిన బడ్జెట్
- ◆ భూపాలపల్లి జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీ హర్షిణి



**కాటారం,మార్చి 20 నవభూమి ప్రతినిధి:** కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన రెండో బడ్జెట్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థ పాలనకు నిదర్శనమని భూపాలపల్లి జిల్లా మాజీ జడ్పీ ఛైర్ పర్షన్ జక్కు శ్రీ హర్షిణి తీవ్రంగా విమర్శించారు. ఎన్నికల ముందు వంద రోజుల్లో అమలు చేస్తామన్న ఆరు గారంటీ లను తుంగలో తొక్కి కాంగ్రెస్ కార్యకర్తల జేబులు నింపడానికి ప్రజాధనం దుర్వినియోగం చేయడానికి బడ్జెట్ లో కేటాయింపులు చేయడం సిగ్గు చేటన్నారు. వంద రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చిన ఆరు గారంటీ లను 500 రోజులైనా అమలు చేయక పోగా అందులో పేర్కొన్న అంశాలను తప్పుదారి పట్టించే ప్రక్రియకు ప్రభుత్వం కుట్రలు చేస్తోందన్నారు. ఆరు గారంటీల్లో యువ వికాసం పేరుతో ప్రతి విద్యార్థికి రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు ఇస్తామని చెప్పి ఇప్పుడు యువ వికాసం పథకాన్ని కాంగ్రెస్ కార్యకర్తల జేబులు నింపే పథకంగా మార్చారన్నారు. అందులో భాగంగా బడ్జెట్ లో రూ.6 వేల కోట్లు కేటాయించి వాటిని విద్యార్థులకు బదులు కాంగ్రెస్ కార్యకర్తలకు పప్పు, బెల్లం లా పంచి పెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. రూ. 2 లక్షల 90 వేల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టిన గత సంవత్సరం లోనే రూ. 70 వేల కోట్ల లోటుందని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే ప్రకటించి ఇప్పుడు రూ.3 లక్షల 5 వేల కోట్లకు ఎలా పెంచారని,గత సంవత్సరంతో పోల్చితే ఇప్పుడు ఆదాయం ఎలా పెరిగిందని ఆమె ప్రశ్నించారు. కొత్తగా రూ.500 కోట్ల పెట్టుబడి పెట్టడానికి కూడా తన ప్రభుత్వం వద్ద డబ్బులు లేవని బేల మాటలు మాట్లాడిన ముఖ్యమంత్రి ఆరు గారంటీ లను అమలు చేయడం మానుకుని రూ.6 వేల కోట్లు కార్యకర్తలకు పంచడానికి బడ్జెట్ కేటాయించడం ఎంతవరకు సమంజసమన్నారు. ఎవడబ్బ సొమ్మని కాంగ్రెస్ కార్యకర్తలకు పంచు తారని,తెలంగాణ అక్కా చెల్లెళ్లకు ప్రతినెలా ఇస్తా అన్న రూ.2500/- లకు బడ్జెట్ లో కేటాయింపులు ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. పరిపాలన చేత కాక తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టను జాతీయ స్థాయిలో దిగజార్చిన రేవంత్ రెడ్డి ఇప్పటికైనా అబద్దాల పునాదుల మీద చేస్తున్న పరిపాలనకు ఫుల్ స్టాప్ పెట్టి వాస్తవం లోకి రావాలని కోరారు. అప్పు చేసి పప్పు కూడు రాష్ట్రనికి ముప్పని రేవంత్ రెడ్డి చెప్తే ఇక అతను అబద్దాలను మానేసి,అప్పులకు తావు లేకుండా అసలు సిసలు బడ్జెట్ ప్రవేశ పెడతాడని ఆశించిన ప్రజలకు నిరాశయే ఎదురైందన్నారు. అంకెల గారడీ తో ఆరు గారంటీ.లకు ఎగనామం పెట్టి,రైతులను,విద్యార్థులను,నిరుద్యోగులను, ఆటో డ్రైవర్లను,గిగ్ వర్కర్లను,మహిళలను, ఉద్యోగులను సబ్బండ వర్గాలను నిండా ముంచిన బడ్జెట్ అని ఆమె విమర్శించారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించిన ప్రభుత్వానికీ ప్రత్యేక కృతజ్ఞతలు

### ఏమార్పీస్ సీనియర్ నాయకులు కన్నా.పర్శరాములు

**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 20** ఎస్సి వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నమని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కన్నా. పర్స రాములు ఆన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వ%శీ%లో అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీలు కలిసి ఏకగ్రీవంగా తీర్మానం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు మూడు దశాబ్దాల ఆకాంక్షను నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి,రాహుల్ గాందీకి ఎస్సి దళిత వర్గాల అందరి తరుపున కృతజ్ఞతలు,ధన్యవాదాలు తెలియ జేస్తున్నామన్నారు ఇకనుండి మాల,మాదిగల మధ్య వున్న మనస్పర్ధలు(వైషమ్యాలను)తొలగించుకొని అన్నదమ్ములుగా కలసి మెలసి వుందామని ఐకమత్యంతోముందుకునడుద్దామన్నారు.బుద్ధుడు చూపిన మార్గం జ్యోతీ బాపూలే, డా బాబా సాహెబ్ అంబేద్కర్ కన్న కలలను సాకారంచేద్దామని చెయ్యిచెయ్యికలుపుదాం సమాజానికి చేయుతనిద్దామని కన్నా.పర్సు రాములు పిలుపు నిచ్చారు

## పరీక్ష కేంద్రాల వద్ద 163 సెక్షన్ అమలు



**నల్లబెల్లి, నవభూమి** : పరీక్షా కేంద్రాల(%జుఇఖుఎఱఅఫ్ఱశీఅ ఆవత్తీవం%) వద్ద 163 సెక్షన్ అమలులో ఉంటుందని ఎస్ఐ గోవర్ధన్ అన్నారు. శుక్రవారం నుండి పదవ తరగతి పరీక్షలు నిర్వహించనున్నందున నల్లబెల్లి మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల తోపాటు కారుణ్య జ్యోతి పాఠశాల పరీక్ష కేంద్రాలను ఎస్సై పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పది పరీక్షలు జరుగుతున్న సమయంలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు మండల కేంద్రంలోని జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని ఆదేశిస్తూ ఆయా జిరాక్స్ సెంటర్ల నిర్వాహకులకు ప్రత్యేక నోటీసులు జారీ చేశారు.అలాగే పరీక్ష రాసే విద్యార్థులు ఒక్కడికి లోనవ్వకుండా నిర్భయంగా పరీక్షలు వ్రాయాలని సూచించారు. ఎంఈఓ అనురాధ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలను పురస్కరించుకొని పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని రెండు పరీక్ష కేంద్రాలలో 354 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. ఇందులో 184 మంది బాలురు 170 మంది బాలికలు పరీక్షలకు హాజరవుతారని స్పష్టం చేశారు. పరీక్షల నిర్వహణలో విద్యార్థులు ఎలాంటి కాపీయింగ్ కు పాల్పడకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. అంతేగాక విద్యార్థుల తల్లిదండ్రులు గాని బంధువులు గాని పరీక్ష కేంద్రాల వద్ద భూమి కూడడం లాంటి కార్యక్రమాలకు చేపట్టకుండా విద్యార్థులు నిర్భయంగా పరీక్షలు రాసేలా ప్రతి ఒక్కరు సహకరించాలని ఆమె సూచించారు

## మహంకాళి దేవాలయంలో నన్నపునేని నరేందర్ పూజలు

**కరీమాబాద్ నవభూమి** : రంగశాయిపేటలోని మహంకాళి దేవాలయంలోగురువారం జరిగిన ఉత్సవాల్లో వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యుడు నన్నాపునేని నరేందర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేవాలయాలు మన సంస్కృతి, సంప్రదాయాల ప్రతిబింబం అన్నారు.ఇలాంటి పవిత్ర కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం ఎంతో గౌరవంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాలపై మాజీ ఎమ్మెల్యే ఆలయ కమిటీతో చర్చించారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



### గౌడ్ల దీక్షలో బహుజన నాయకులు పాల్గొని

## సంఘీభావం ప్రకటించాలని విజ్ఞప్తి



**జనగామ నవభూమి ప్రతినిధి మార్చి 20:** జనగామ జిల్లా పేరు సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా నామకరణము చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర%శీ%లో గౌడ సంఘాల సమన్వయ వేదిక ఆద్వర్యంలో శుక్రవార%శీ% రోజున కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే దీక్ష కార్యక్రమంలో పార్టీ రాజకీయాలకతీతంగా గౌడ బంధువులు పాల్గొని విజయవంతం చేయగలరని, బహుజన నాయకులు పాల్గొని సంఘీభావం ప్రకటించాలని గౌడ సంఘాల సమన్వయ వేదిక నాయకులు అంబాల నారాయణ గౌడ్, వంగ సదానందం గౌడ్, కన్న పరశు రాములుగౌడ్, పల్సం సోమన్నగౌడ్లుకోరారు.దీక్షలో కూర్చునే ఆసక్తి గలవారు పేర్లను కన్నపరశు రాములుకు9396723272రఘునాథ గౌడ్ 9704106297కు మేసేజ్ ద్వారా ముందుగా తెలుపాలని విజ్ఞప్తి చేసారు. శాంతియుతంగా చౌరస్తాలో ఉన్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించి ఉదయం 9 గం. లకు కలెక్టర్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన శ్యామియాణలో దీక్ష ప్రారంభిస్తారనీ తెలిపారు హైదారాబాద్తో పాటు వివిధ జిల్లాలకు చెందిన గౌడసంఘాలనాయకులు, బహుజన నాయకులు పాల్గొని జనగామ జిల్లా నాయకులకు సంఘీభావం తెలుపు తారని, సర్దార్ సర్వాయి పాపన్న వేషధారణ చేసిన నటుడు జైహింద్ గౌడ్తో పాటు అన్ని రంగాలలో ఉన్న గౌడ్ ప్రముఖులు ఈ కార్య క్రమంలో పాల్గొంటునట్లు వారు తెలిపారు. కలెక్టరును కలిసి వినతి పత్రం సమర్పించిన తర్వాత సా. 3 గం. లకు దీక్ష విరమణ అనంతరం గ్రామాలకు తిరిగి వెళతారని వివరించారు.గౌడ బంధువులు తమ తమ బహుజన మిత్రులతో కలసి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయగలరని వారు కోరారు.

## గోకుల్ ఫ్లాట్స్ నుండి బస్సు సర్వీసులు

■ ప్రారంభించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ







**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 20:** మాదాపూర్ డివిజన్ పరిధిలో గల గోకుల్ ప్లాట్స్ కాలనీకి నూతనంగా ఆర్టీసీ బస్సు సర్వీసులను పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సంధ్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ చాలా కాలంగా గోకుల్ ప్లాట్స్ కాలనీవాసులు కోరుతున్న విధంగా గురువారం ఆర్టీసీ బస్సు సర్వీసును ప్రారంభించడంతో చిరకాల కోరిక నెరవేరిందని అన్నారు. పరిసర ప్రాంత ప్రజలు ఈ సదవకాశంను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. గోకుల్ ప్లాట్స్ నుండి సికింద్రాబాద్ వరకు ఒక బస్సు సర్వీస్, మెహిదీపట్నం వరకు మరో బస్సు సర్వీస్ నడుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎ.సంజీవ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బ్రిక్ శ్రీను, గుమ్మడి శ్రీను, సాంబశివరావు, మహిళలు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం

■ ఎస్సీ, బీసీ బిల్లుల ఆమోదం చారిత్రాత్మకం

■ బడ్జెట్‌లో గ్రేటర్‌కు రూ.3.10 కోట్లు నిధులు

■ శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 20:** ఎస్సీ వర్గీకరణ, బీసీ బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందేలా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, స్టాండింగ్ కమిటీ సభ్యుడు వి.జగదీశ్వర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం, బీసీ రిజర్వేషన్ల బిల్లు సైతం అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం పొందడం, గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం 2025-26 బడ్జెట్‌లో జీహెచ్ఎంసీకి రూ.3,101.21 కోట్లు కేటాయించిన సందర్భంగా గురువారం టిపిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఆదేశానుసారం గురువారం సంబరాలు జరుపుకున్నారు. హాఫీజ్ పేట్ వార్డ్ కార్యాలయంలో కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్ ఫ్లెక్సీలకు నియోజకవర్గ నాయకులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలతో కలిసి జగదీశ్వర్ గౌడ్ పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జ్, నాయకులు మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఉత్తర్వుల మేరకు ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడానికి కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, స్వాతంత్రం వచ్చిన తర్వాత ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన చెయ్యని పని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని చెప్పారు. ఇది చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించే రోజు అని, బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ బిల్లు పాస్ అయినందున చాలా సంవత్సరాల కల నెరవేరిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలింగ్ యాదగిరి గౌడ్, పూజారి, కనకమామిడి నరేందర్ గౌడ్, సుదర్శన్, సత్తార్ హుస్సేన్, లక్ష్మణ్, కనకారెడ్డి, రవి, జంగయ్య, బాజి, జోసెఫ్, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.